వర్డ్ అనాలజీ-1

ఈ అంశానికి పరిధి అంటూ లేదు. విశ్వంలోని ప్రతి అంశంపై కనీస అవగాహన ఉండాలి. ప్రతి రంగానికి, ప్రతి సబ్జెక్టుకు సంబంధించి అవగాహన ఉండాలి. దేశాలు, రాజధానులు, కరెన్సీ, రాష్ట్రాలు, దేశ అధ్యక్షులు, రాష్ట్రపతులు, ప్రధానమంత్రులు, వివిధ రకాల పనివాళ్లు, వాళ్లు చేసే పనులు, వాడే వస్తువులు, క్రీడలు, నాట్యాలు, వాటిలోని భాగాలు... ఇలా చెప్పుకుంటూ పోతే అనంతమైన అంశాలుంటాయి. ప్రతి వాటిపై కొంత పరిజ్ఞానం ఉండాలి. ఇందులో కొన్ని అంశాల గురించి పరిశీలిద్దాం.

● దేశాలు – రాజధానులు

1. ఇండియా : న్యూఢిల్లీ : : జపాన్ : .....

ఎ) జకర్తా బి) టోక్యో

సి) బీజింగ్ డి) కొలంబో

సమాధానం 'బి'

● ఇండియా రాజధాని న్యూఢిల్లీ. అదే విధంగా జపాన్ రాజధాని టోక్యో

2. ఇటలీ : రోమ్ : : ఫిన్‌లాండ్ : .....

ఎ) హెల్సింకి బి) బ్రసెల్స్ సి) వియన్నా డి) పారిస్

సమాధానం 'ఎ'

● దేశాలు – కరెన్సీ

3. చైనా : యువాన్ : : బంగ్లాదేశ్ : .....

ఎ) డాలర్ బి) రూపాయి సి) ఢాకా డి) టాకా

సమాధానం 'డి'

చైనా కరెన్సీ యువాన్. అదే విధంగా బంగ్లాదేశ్ కరెన్సీ టాకా.

4. అర్జెంటీనా : పెసో : : బ్రెజిల్ : .....

ఎ) పెసో బి) పౌండు

సి) రియల్ డి) రూపాయి

సమాధానం 'సి'

● దేశాలు – పర్వతశిఖరాలు

5. ఇండియా : నందాదేవి : : .....

ఎ) దవళగిరి : నేపాల్ బి) నేపాల్ : అన్నపూర్ణ

సి) మెక్ కిన్లీ : అలస్కా డి)మిన్యా కొంక : చైనా

సమాధానం 'బి'

ఇండియాలో ఉన్న పర్వతం నందాదేవి. ఆ విధంగా కింద ఉన్న నాలుగు సమాధానాలు సరైనవే, కానీ ప్రశ్నలో మొదట దేశం పేరు, ఆ తర్వాత పర్వతం పేరు ఇచ్చారు.

ఆ విధంగా నేపాల్ : అన్నపూర్ణ ఉంది. కాబట్టి సమాధానం (బి). ఒక వేళ ఎ, సి, డి ఆప్షన్‌లలో దేశం పేరు ముందు ఉన్నట్లైతే అవి కూడా సరైన సమాధానాలు అయ్యేవి. కాని అలా లేవు.

6. మజ్‌టాగ్ : చైనా : : దవళగిరి : .....

ఎ) నేపాల్ బి) ఇండియా సి) టిబెట్ డి) పాకిస్తాన్

సమాధానం 'ఎ'

● దేశాలు – అధికార గ్రంథాలు

7. బ్రిటన్ : బ్లూ బుక్ : : ఫ్రాన్స్ : .....

ఎ) గ్రే బుక్ బి) ఎల్లో బుక్ సి) వైట్ బుక్ డి) ఆరంజ్ బుక్

సమాధానం 'బి'

● దేశాల పాతపేర్లు ; కొత్త పేర్లు

8. మెసపటోమియా : ఇరాక్ : : పర్షియా : .....

ఎ) మయన్మార్ బి) శ్రీలంకా సి) పాకిస్తాన్ డి) ఇరాన్

సమాధానం 'డి'

● దేశాలు – అంతరిక్ష కేంద్రాలు

9. శ్రీహరికోట : ఇండియా : : ఒసాకి : .....

ఎ) ఇటలీ బి) చైనా

సి) జపాన్ డి) రష్యా

సమాధానం 'సి'

● వీటితో పాటు దేశాలు–ఎడారులు, దేశాలు– జాతీయ పుష్పాలు, దేశాలు–పార్లమెంటులు, నదులు, నది తీరాన గల నగరాలు, ముఖ్యమైన దర్శనీయ ప్రదేశాలు. వివిధ

దేశాలు–విమానాశ్రయాలు, మొదలైనవి క్షుణ్ణంగా తెలుసుకోవాలి. ఇంకా ప్రమాణాలు (Units)

10. కాలం : గంట : : దూరం : .....

ఎ) లీటరు బి) కిలోగ్రాం సి) నిమిషం డి) కిలోమీటరు

సమాధానం 'డి'

● పరికరాలు – కొలతలు
(Instruments and Measurements)

11. భూకంప లేఖిని (Seismograph) : భూకంపాలు : : ఓడోమీటర్ : .....

ఎ) కాలం బి) దూరం సి) వేగం డి) పొడవు

సమాధానం 'సి'

● పనివాళ్లు – వాళ్లు వాడే వస్తువులు
(Worker and Tool)

12. రచయిత : కలం : : దర్జీ : .....

ఎ) బట్ట బి) సూది

సి) కుట్టడం డి) పైవన్నీ

సమాధానం 'బి'

● పనివారు – వారి ఉత్పాదనలు
(Workers and Products)

13. రచయిత : పుస్తకం : : నటుడు : .....

ఎ) సినిమా బి) నటించడం సి) గ్రంథం డి) హీరో

సమాధానం 'బి'

● ఉత్పత్తులు – ముడి సరుకులు
(Products and Raw Materials)

14. గోడ : ఇటుక : : పుస్తకం : .....

ఎ) పెన్ను బి) కాగితం

సి) నవల డి) చదువు

సమాధానం 'బి'

● పనివారు – పనిచేసే స్థలం (Workers and Working place)

15. ఉపాధ్యాయుడు : పాఠశాల : : వైద్యుడు : .....

ఎ) హాస్పిటల్ బి) ఆటస్థలంసి) పొలం డి) ఆఫీస్

సమాధానం 'ఎ'

● పనిముట్లు వాటి చర్యలు (Tools and Actions)

16. పెన్ను : రాయడం : : కత్తి : .....

ఎ) ఇనుము బి) చాకు

సి) కోయడం డి) ఏదీ కాదు

సమాధానం 'సి'

● మగ – ఆడ (Male and Female)

17. కొడుకు : కూతురు : : అల్లుడు : .....

ఎ) అత్త బి) అమ్మ

సి) కూతురు డి) కోడలు

సమాధానం 'డి'

● వ్యక్తిగతం – తరగతి (Individual and Class)

18. మానవుడు : క్షీరదం : : పాము : .....

ఎ) ఉభయచరం బి) జంతువు సి) సరిసృపం డి) పక్షి

సమాధానం 'సి'

● కారణం – ఫలితం (Cause and Effect)

19. పరుగెత్తడం : అలసిపోవడం : : .....

ఎ) నడవడం : పరుగెత్తడం

బి) ఉపవాసం : ఆకలి

సి) మేక : జంతువు

డి) ఉపాధ్యాయుడు : విద్యార్థి

సమాధానం 'బి'

● (Study and Topic)

20. గ్రాఫాలజి : చేతి రాత : : లా : .....

ఎ) నేరాలు బి) న్యాయం సి) చట్టం డి) అవినీతి

సమాధానం 'బి'

● కాలం – వరుసక్రమం (Time Sequence)

21. బుధవారం : గురువారం : : ఫిబ్రవరి : .....

ఎ) జనవరి బి) ఫిబ్రవరి సి) మార్చి డి) ఏప్రిల్

సమాధానం 'సి'

22. మంగళవారం : సోమవారం : : .....

ఎ) శనివారం : బుధవారం

బి) శుక్రవారం : మంగళవారం

సి) మే : ఏప్రిల్

డి) జూలై : ఆగస్టు

సమాధానం 'సి'

● మొత్తం – అందులో కొంత భాగం (Whole and Part)

23. శరీరం : కాళ్లు : : .....

ఎ) చేతులు : శరీరం బి) కారు : స్టీరింగు

సి) హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్

డి) పైవన్నీ

సమాధానం 'బి'

● కొంతభాగం – మొత్తం (Part and Whole)

24. ఆంధ్రప్రదేశ్ : భారతదేశం : : .....

ఎ) చెన్నై : తమిళనాడు

బి) ఆంధ్రప్రదేశ్ : నల్గొండ

సి) హైదరాబాద్ : అశోక్‌నగర్

డి) ఏదీకాదు

సమాధానం 'ఎ'

● కొంతభాగం – కొంతభాగం (Part and Part)

25. కాళ్లు : చేతులు : : .....

ఎ) ఆంధ్రప్రదేశ్ : చైనా

బి) స్కూటర్ : కారు

సి) హైదరాబాద్ : శ్రీకాకుళం

డి) ఎ, సి

సమాధానం 'సి'

● కాళ్లు, చేతులు మానవ శరీరంలో భాగాలు హైదరాబాద్, శ్రీకాకుళం ఆంధ్రప్రదేశ్‌లో భాగాలు వర్డ్ అనాలజీలో తరచుగా వచ్చే కొన్ని అంశాల గురించి చర్చించాం.

వర్డ్ అనాలజి అంటే కేవలం ఇప్పుడు ఇచ్చిన అంశాలే అని పొరపడకండి. వీటితో పాటు నిత్యజీవితంలో మనం చూస్తున్న ఎన్నో అంశాలు, మనకు ఎదురవుతున్న అంశాలు గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలి.

వీటిగురించి తెలుసుకోవాలి

దేశ బడ్జెట్, రైల్వే బడ్జెట్, రాష్ట్ర బడ్జెట్, వన్యమృగ సంరక్షణా కేంద్రాలు, జాతీయ పార్కులు, జిల్లాలు వాటి ముఖ్య పట్టణాలు, వివిధ పదాలు అర్థాలు, వ్యతిరేక పదాలు, ... ఇలా అవీ, ఇవీ అని కాదు దాదాపు సమస్త విషయాలపై అవగాహన కలిగి ఉండాలి.

వీటితో పాటు క్రీడలు, క్రీడాకారులు, నాట్యాలు, నృత్యకారులు (Dances), అవి ఏ ప్రాంతానికి సంబంధించినవి, మానవులలో వివిధ తెగలు, ఆ ప్రాంతాలు, భాషలు, నదులు మొదలగు వాటిపై పట్టు సాధించాలి.

ఇప్పటి వరకు ప్రస్తావించిన కొన్ని అంశాలలో, ప్రతి అంశానికి ఒకటి, రెండు ఉదాహరణలు మాత్రమే చెప్పుకున్నాం. ఆ అంశాలకు సంబం ధించి పూర్తి వివరాలు నేర్చుకోండి. సాధన చేయండి. విజయం మీదే. బెస్టాఫ్ లక్.